మహిళాభ్యున్నతే సీఎం జగన్ ధ్యేయం

మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట: మహిళాభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఎస్.కోట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాలకు మంత్రి బొత్స ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఎస్.కోట మండలంలో ఉన్న డ్వాక్రా మహిళలకు 3వ విడత రుణమాఫీ కింద రూ.7.83 కోట్లు విడుదల చేసారని, రెండు రోజుల్లో ఆ నిధులు మీ ఖాతాల్లో జమ కానున్నాయని వెల్లడించారు. ఇక టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో డ్వాక్రా సంఘాల రుణాలు మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మోసం చేసారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. చంద్రబాబు చేసిన మోసాన్ని మహిళలు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా..ఎంత రుణం ఉంటే అంత మొత్తాన్ని నాలుగు విడతల్లో జమ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందే తడవుగా డ్వాక్రా మహిళల ఖాతాల్లో ఇప్పటికి మూడు విడతల్లో డబ్బులు జమ చేసారని, నాలుగో విడత కూడా జనవరిలో జమ చేస్తారని చెప్పారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల పక్షపాతి జగన్‌ను ఆశీర్వదించాలని, పెత్తందార్లకు కొమ్ముకాసే చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని కోరారు. అర్హతే ప్రామాణికంగా పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తున్న సీఎం జగనన్న సారధ్యంలోని వైసీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని సూచించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, ఈ ప్రభుత్వం నాడు-నేడు పథకంతో పాఠశాలలను తీర్చిదిద్దిందని, ప్రతి ఒక్కరూ మీ పిల్లలను బాగా చదివించుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఇందు కూరి రఘురాజు మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్లు కల్పించి ఉన్నత పదవుల్లో కూర్చోపెట్టిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు మంత్రి, ఇతర ప్రతినిధులు రూ.7.83 కోట్ల చెక్కును అందజేశారు.

ఈ సంబరాల్లో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జీసీసీ రాష్ట్ర ఛైర్మన్ శోభ స్వాతిరాణి, మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఎంపీపీలు ఎస్.సోమేశ్వరరావు, గేదెల శ్రీనివాసరావు, డి.సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, పీడీ కళ్యాణ చక్రవర్తి, ఏరియా కోఆర్డినేటర్ జయశ్రీ, తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ శేషుబాబు, ఈఓపీఆర్డీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకట రమణ, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్ పాల్గొన్నారు.

చెరువు మధ్య రోడ్డు వేసిన వారిపై చర్యలు: తహశీల్దార్

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలోని చిన్నపాలవలస గ్రామ రెవెన్యూలో ఉన్న కాకుల బంధ చెరువులో అక్రమ నిర్మాణం చేపట్టారని విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన తెర్లాం తహశీల్దార్ డోల రాజేశ్వర్రావు శనివారం పరిశీలించారు. అక్రమంగా రోడ్డు వేసుకున్న చెరువు వద్దకు వచ్చి ఆ గ్రామ వీఆర్వో స్వప్నతో పాటు పలువురు వీఆర్వోలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే ఈ చెరువు మధ్య నుంచి రోడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వీఆర్వోకు ఆదేశించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్టమెంట్‌కు తెలియజేసి వాల్టా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం దిగువన ఉన్న ఆయకట్టు రైతు తెలిపిన వివరాలు మేరకు ఇంతకు ముందు ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసి రిటైర్ అయిన ఈ.జంగాల ఆనంద్ భూసామి అయిన వ్యక్తి చెరువులో అడ్డంగా గట్టు వేసుకొన్నారని రైతులు తెలిపారు. చేపల పెంపకానికి పనికొస్తుందని ఉద్దేశ్యంతో రోడ్డు పక్కనే ఆనుకుని ఉన్న పొలము యజమాని ఈ విధంగా ఆక్రమించుకున్నాడని అన్నారు. చేపలను పెంచుకోవాలనే ఉద్దేశంతో ఈ చెరువు కబ్జాకు పాల్పడుతున్నారని, పక్కనున్న రైతులు అడిగితే తమపై దౌర్జన్యానికి దిగుతున్నాడని, బెదిరింపు చర్యలు చేపడుతున్నారని, చెరువు దిగువన ఉన్న ఆయకట్టు రైతు పొగిరి గ్రామానికి చెందిన లెనిన్ శనివారం విశాలాంధ్ర విలేకరికి తెలిపారు. అధికారులను మొరపెట్టుకుంటూ తక్షణమే తనపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వారిని, తహశీల్దార్ వారిని, ఇరిగేషన్ అధికారులను కోరుకుంటున్నామని ఓ రైతన్న విలేకరుల వద్ద వాపోయాడు. ఎక్కడికక్కడ చెరువుకు అడ్డంగా రోడ్డులు వేసేస్తే ఎలా అని ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సీతంలో ముగిసిన హ్యాకథాన్-2023

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సీతం ఇంజినీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న హ్యాకథాన్ ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. సీతం కళాశాల, బ్రెయిన్ ఓ విజన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణ, స్మార్ట్ విజయనగరం శీర్షికపై హ్యాకథాన్ జరుగుతున్న విషయం విధితమే. బ్రెయిన్ ఓ విజన్ బృందం సి.ఇ.ఓ గణేష్ నాగ్ నేతృత్వంలో వెబ్ డెవలప్‌మెంట్‌లో విద్యార్థులకు తక్కువ-కోడ్/నో-కోడ్ పద్ధతుల్లో శిక్షణ ఇచ్చారు. బ్రెయిన్ ఓ విజన్ ఎగ్జిక్యూటివ్స్ ద్వారా 5, 6వ తేదీల్లో రెండు రోజుల పాటు శిక్షణ కొనసాగింది. విద్యార్థులు తాము అభివృద్ధి చేసిన ప్రాజెక్ట్‌ను శుక్రవారం 24 గంటల పాటు పగలు, రాత్రి మొత్తం కళాశాలలో ఉండి పూర్తి చేశారు. ముగింపు రోజున విజయం సాధించిన విద్యార్థులకు బహుమతి, యోగ్యత సర్టిఫికెట్ అందజేసారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఛైర్మెన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ డాక్టర్ కేసలి అప్పారావు, బోధి జాడే లిమిటెడ్, కెనడా నుంచి హుయిజాంగ్ యాంగ్, సీనియర్ డైరెక్టర్, సొల్యూషన్స్ ఆర్కిటెక్చర్, క్రోగర్ టెక్నాలజీ, క్రోగర్ ఇంక్, సిన్సినాటి, ఓహియో, అమెరికా నుంచి మజ్జి శ్రీనివాసరావు, సత్య విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, సి.ఎస్.ఇ. విభాగాధిపతి డాక్టర్. జి వేణు మాధవరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లా కేంద్రంలో దళిత ఉద్యమ నేత, భారతదేశ మాజీ ఉప ప్రధాని దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శనివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రతినిధులు డిప్యూటీ స్పీకర్ కోలగట్లను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అంటరానితనం నిర్మూలన కోసం అహర్నిశలు పోరాటం చేసిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ అణగారిన వర్గాన్ని అభ్యున్నతి బాట వైపు నడిపిన పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని, జిల్లా కేంద్రంలో విగ్రహ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

మళ్లీ జగనన్ననే గెలిపించండి: ఎమ్మెల్యే బడ్డుకొండ

విశాలాంధ్ర - భోగాపురం: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ జగనన్నను గెలిపిస్తేనే అందరు భవిష్యత్తు బాగుంటుందని నెల్లిమర్ల శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని మండలంలో బైరెడ్డి పాలెం పంచాయతీలో శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి వివక్ష చూపించకుండా అర్హత ప్రామాణికంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా మరలా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, బైరెడ్డి ఎర్రప్పల నారాయణ పడాల భాను ప్రకాష్, పడాల శ్రీనివాస రావు, వాలంటీర్లు, గృహసారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ బెల్లాన చొరవతో దక్కిన ఫలితం

వికలాంగులకు కృత్రిమ అవయవాల ఏర్పాటుకు శిబిరాలు

విశాలాంధ్ర - విజయనగరం: విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్‌కు చేసిన అభ్యర్ధన మేరకు విజయనగరం జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు అవసరమగు ఉపకరణాలు, భారత ప్రభుత్వంచే గుర్తించబడిన ప్రముఖ కృతిమ అవయవముల తయారీ కేంద్రం (ఆలిమ్‌కో) అందజేయనుంది. సుమారు 4 కోట్ల రూపాయలు విలువైన ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. దీనికి సంబంధించి నియోజక వర్గాల వారీగా గుర్తింపు శిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలక్టర్ ఆదేశాలు జారి చేసారు. ఈ శిబిరాలలో ఒక సంవత్సరం వయస్సుగల వినికిడి లోపం గల పిల్లలకు అవసరమగు పరీక్షలు /సర్జరీ చేసి, ఉపకరణలను అమర్చడం జరుగుతుంది. ఏప్రిల్ 10న ఎస్.కోటలో, 12న బొబ్బిలిలో, 13న రాజాంలో, 15 చీపురుపల్లిలో, 17న గజపతినగరంలో, 19న నెల్లిమర్లలో, 21న విజయనగరంలో శిబిరాలను ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 10వ తేదీ సోమవారం ధర్మవరం జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద జిల్లా యంత్రాంగం సహాయంతో గుర్తింపు శిబిరం నిర్వహించి ఉచితంగా మూడు చక్రముల సైకిల్, వీల్ ఛైర్, చెవిటి మిషన్, బ్యాటరీ ఆపరేటింగ్ మూడు చక్రముల బండి మొదలగు సహాయ వస్తు పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుంది.

ప్రకృతి వ్యవసాయంతో రైతుకు మేలు

విశాలాంధ్ర - గరివిడి: మండలం గెడ్డవువలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా కె. పైడినాయుడు ఆధ్వర్యంలో ద్రవ జీవామృతం తయారు చేసి అవగాహన కల్పించారు. జీవామృతం తయారీకి ఒక డ్రమ్ములో నీరు పోసి రెండు కేజీలు బెల్లం, రెండు కేజీలు పప్పుల పిండి, 10 లీటర్ల ఆవు మూత్రం ఇవన్నీ కలిపి డ్రమ్ములో కలపాలని పైడినాయుడు అన్నారు. మూడు రోజులు కలిపి నాలుగో రోజు తర్వాత జీవామృతం తయారవుతుందన్నారు. ఈ తయారైన ద్రవ జీవామృతంను పెంట గెత్తంలో వేయాలని బాగా కలిపి పొలంలో వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ గోవిందరెడ్డి, నాగమణి, తుమ్మగంటి సుశీల రైతులు పాల్గొన్నారు.

16న ఆనందోబ్రహ్మ

విశాలాంధ్ర - బొబ్బిలి: యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 16 ఆదివారం సాయంత్రం 5 నుండి 7 వరకు 11వ ఆనందోబ్రహ్మ ప్రదర్శనను స్థానిక కళాభారతి ఆడిటోరియంలో ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షుడు ఎం.విజయ మోహన్‌రావు శనివారం తెలిపారు. క్లబ్ కార్యాలయంలో మాట్లాడుతూ

ఔత్సాహిక కళాకారుల కళా ప్రతిభను ప్రదర్శించుకునే చక్కని వేదికగా ఆనందోబ్రహ్మను రూపొందించామన్నారు. చారిత్రిక, పౌరాణిక, జానపద, కళా రూపాల విభిన్న ప్రదర్శనలతో ఇప్పటివరకు ప్రతీ నెలా మూడవ ఆదివారం పది నెలల పాటు పది ప్రదర్శనలు ఇచ్చామని చెప్పారు. ఈ ఆనందోబ్రహ్మ ప్రదర్శనలో పాల్గొనదలిచిన కళాకారులు 9440744741లో తమను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో సభ్యులు ఎన్నా బాబు, తాడుతూరి వెంకట రమణ, పీతల శ్రీనివాస్, ధూపం వాసు, ఏ.వెంకట రమణ పాల్గొన్నారు.

శ్మశానవాటిక రోడ్డు నిర్మాణం పరిశీలన

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణంలో లావేరు రోడ్‌లో నిర్మిస్తున్న శ్మశాన వాటిక రోడ్డును విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, అభిమానులు, పెదబాబు యువసేన తదితరుల పాల్గొన్నారు.

సంఘం పటిష్టతతోనే రైతు సమస్యలు పరిష్కారం

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి

విశాలాంధ్ర - పాలకొండ: పార్వతీపురం మన్యం జిల్లా మహాసభలు మే 8, 9 తేదీల్లో పార్వతీపురంలో జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో గ్రామాలలో సభ్యత్వంతో పాటు గ్రామ కమిటీలు వేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అన్నారు. పాలకొండ మండలం లుంబూరు గ్రామంలో వావిలపల్లి రమణమూర్తి అధ్యక్షతన జరిగిన గ్రామ కమిటీ సమావేశంలో 19 మందితో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని, ఈ కమిటీకి గ్రామ అధ్యక్షులుగా చోడవరపు సాంబమూర్తి, లోలుగు సంగం నాయుడును కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ రైతు ఉద్యమాల ద్వారా సాధించుకున్న చట్టాలను నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదాని, అంబానీ వంటి బహుజాతి సంస్థలకు ఊడిగం చేస్తూ రైతును కష్టాలు పాలు చేయడానికి సిద్ధమవుతుందని అందులో భాగమే రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలని గుర్తు చేశారు. కరోనా భయంతో ప్రపంచవ్యాప్తంగా ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ దీనస్థితిలో బ్రతుకుతున్న సమయంలో 13 నెలలు పాటు శాంతియుతంగా పెద్ద ఎత్తున రైతాంగం పోరాడగా ఆ పోరాటాన్ని ప్రక్కదోవ పట్టించడానికి పడరాని పాట్లు మోపిన నరేంద్ర మోడీ వారి మంత్రి వర్గం చివరకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేకచట్టాలను రద్దు చేస్తామని చెప్పి సంవత్సరకాలం అవుతున్నా, నేటికీ ఆనాడు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు.

సంఘ నిర్మాణ పటిష్టతతోనే సమస్యలు పరిష్కరించుకోగలమని గుర్తు చేశారు. చోడవరపు సాంబమూర్తి (అధ్యక్షులు), లోలుగు సంఘం నాయుడు(ప్రధాన కార్యదర్శి), బెజ్జపురం వీరన్న నాయుడు, (వైస్ ప్రెసిడెంట్), పాలవలస సంజీవ్ కుమార్(సహాయ కార్యదర్శి), కొండు పట్టాభి నాయుడు (కోశాధికారిగా)ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ అలుబిల్లి త్రినాధ రావు, శ్రీనివాసరావు, గురుబిల్లి జనార్దన్ రావు, పడాల రాము, కలిసేట్టి కేశవరావు, రౌతు రామచంద్రరావు, పులి రమణ తదితరులు పాల్గొన్నారు.

మోడీ హటావో దేశ్ బచావో

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జీవన్న

విశాలాంధ్ర - కురుపాం: మోడీ హటావో దేశ్ బచావో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోటజీవన్న పిలుపునిచ్చారు. శనివారం నీలకంఠాపురంలో సీపీఐ ఏరియా సమితి సమావేశంలో మాట్లాడారు. మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అన్యాయం, వివక్షపూరిత విధానాలు, ద్రోహానికి వ్యతిరేకంగా పోరాడాలని, మతోన్మాదాన్ని నిలువరించాలని, దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రచారోద్యమం చేయబోతున్నామని అన్నారు. రాష్ట్రంలో తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ వివిధ సందర్భాల్లో మత ఉద్రిక్తతలను రెచ్చగొడుతుందన్నారు. మతం ప్రజలకున్న వ్యక్తిగత స్వేచ్ఛ అని కానీ ఆర్ఎస్ఎస్ బిజెపిలు శ్రీరామనవమి సందర్భంగా శోభాయాత్రలు, వివిధ కార్యక్రమాల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను తెస్తోందన్నారు. దేశంలో ఉన్న వనరులన్నీ అదానికి కారు చౌకగా అప్పజెబుతోందని అన్నారు. విద్యా విధానం, పారిశ్రామిక విధానాలను అస్తవ్యస్తం చేసారని, అదానీ లాంటి వారికి కొమ్ముకాచి రాష్ట్ర సంపదను వారికి అప్పగిస్తుందన్నారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరానికి నిధులివ్వలేదని, అక్కడ మునిగిపోతున్న నిర్వాసితులకు సహాయం చేయలేదని, కేంద్ర ప్రభుత్వం నుండి ఇన్ని వైఫల్యాలు కనిపించినా సరే మన రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు బిజెపి కేంద్ర ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, జిల్లా సమితి సభ్యులు పూల ప్రసాదు, మందంగి సింగన్న, పత్తిక మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తులో ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని బూర్జ, లక్ష్మీపురం గ్రామాలలో శనివారం జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్యే అలజింగి జోగారావు పాల్గొని ఆయా గ్రామాలలో ప్రజల ఇళ్లకు వెళ్లి వారిని నేరుగా కలుసుకొని సంక్షేమాన్ని వివరించారు. ప్రజా మద్దతు పుస్తకంలో పొందుపరిచిన ఐదుప్రశ్నలను వారిని అడిగి అవును అని సమాధానం చెప్పినట్లయితే వారికి రసీదులు అందించి వారి నుంచి మద్దతు స్వీకరిస్తూ వారి ఇంటి డోరుపై జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్‌ను, ఫోన్‌పై స్టిక్కర్ను అతికించి వారితో కలిసి ఫోటో దిగారు. భవిష్యత్తులో జగన్‌పై నమ్మకం ఉంచి మళ్లీ ఆయన పాలనే కావాలని, రావాలని ప్రజలు విశ్వసించడంతో పాటుగా ప్రభుత్వానికి మద్దతుగా ప్రజలందరూ మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, గ్రామసర్పంచ్ గుజ్జల దాసు, ఎంపీటీసీలు టీ సూరపు నాయుడు, టీ పార్వతమ్మ, సీనియర్ నాయకులుఆర్వీ ప్రసాద్, తెంటు వెంకట అప్పలనాయుడు, బుడితి ముకుంద, మండలత్రినాథ, సచివాలయంల కన్వీనర్లు, గృహసారథులు, వైసిపి కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు బదిలీ

నూతన ఎస్పీగా విక్రాంత్ పాటిల్

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వాసన్ విద్యా సాగర్ నాయుడును బదిలీ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం అర్థరాత్రి ఉత్తర్వులు జారీచేసింది. ఆయన స్థానంలో విజయనగరం 5వ బెటాలియన్ కమాండెంటుగా పనిచేస్తున్న విక్రాంత్ పాటిల్‌ను పార్వతీపురం మన్యంజిల్లా ఎస్పీగా నియామకం చేసినట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విక్రాంత్ పాటిల్ భార్య దీపిక పాటిల్ విజయనగరం జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న సంగతి తెలిసిందే. కొత్తగా నియమించబడిన విక్రాంత్ పాటిల్ ఉమ్మడిజిల్లాలో 5వ బెటాలియన్ కమాండెంటుగా, గతంలో విజయనగరం ఓఎస్‌డీగా పనిచేయడం వల్ల విజయనగరం, పార్వతీపురం జిల్లాలపై పూర్తి అవగాహన ఉంది. ఇదిలా ఉండగా కొత్త జిల్లా ఏర్పడిన తరువాత మొదటి ఎస్పీగా గత ఏడాదికాలం నుండి పనిచేసిన విద్యాసాగర్ నాయుడుకు అటు పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ఇటు జిల్లా ప్రజల్లో, జిల్లాలోని ఇతర అధికారులలో, ప్రజాసంఘాల నేతల్లో మంచి అధికారిగా గుర్తింపు పొందారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఆయన అనుసరించిన విధానంతో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. జిల్లాలో నిర్వహించిన స్పందనలో తనదైన ముద్రను వేసుకున్నారు. శాంతి భద్రతలు పరిరక్షణతోపాటు జిల్లాలో ప్రజాసంఘాలు నిర్వహించే ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లు నిర్వహించే సమయంలో నవ్వుతో సమాధానం చెప్పి తనపని తానూ చట్టప్రకారం చేసేవారు. పాలకొండ ప్రాంతంలో జిల్లా కలెక్టరును రైతులు అడ్డుకున్న సమయంలో కూడా సమయ స్ఫూర్తిగా వ్యవహరించి జిల్లా కలెక్టరుతో ఒప్పించి రైతులపై పెట్టిన కేసులు 24గంటల్లో ఉపసంహరణ రాష్ట్రస్థాయిలో మరువలేనిదిగా చెప్పవచ్చును. జిల్లాలో ఎస్పీతో పాటు జాయింట్ కలెక్టర్ ఆనంద్ బదిలీ జిల్లా ప్రజలను నిరుత్సాహపరిచిందని అందరూ అనుకోవడం స్పష్టంగా కనిపిస్తుంది.

గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను డీఐఓ పరిశీలన

విశాలాంధ్ర - బెలగాం: సీతానగరం మండలం నిడగల్లు, నీలకంఠాపురం, వెంకటాపురం(కె), పాపమ్మవలస, మరిపివలస గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను శనివారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డా. టీ. జగన్మోహనరావు ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమికంగా ఉండాల్సిన మందులు ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్స్, ఐరన్ మాత్రలు స్టాక్ వివరాలను పరిశీలించారు. పిల్లలు, గర్భిణీలలో రక్తహీనత నివారణకు ఎంతో ఆవశ్యకమైన ఈ మందులు అంగన్వాడీ కేంద్రాల్లో తప్పకుండా ఉంచాలని వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు స్టాక్‌ను పరిశీలించి అవసరమైన మేరకు భర్తీ చేయాలని సూచించారు. గర్భిణీలకు ఐరన్ మాత్రలు ప్రతి రోజూ భోజనం తర్వాత వేయించాలని, అదేవిధంగా పిల్లలకు వారానికి రెండు సార్లు ఐరన్ సిరప్స్ భోజనం తర్వాత వేయించాలని సూచించారు. ఈ మేరకు ఐరన్ సిరప్స్ సిబ్బంది పిల్లలకు వేయడాన్ని డిఐఒ పరిశీలించారు. పిల్లల బరువు, ఎత్తులను పరిశీలించి వయస్సుకు తగ్గట్టుగా ఉన్నదీ లేనిదీ సరిచూసారు. ఇద్దరు పిల్లలకు జిల్లా ఆసుపత్రిలో ఎన్.ఆర్.సి కేంద్రంలో అడ్మిట్ చేయాల్సిందిగా సూచించారు. అదేవిధంగా పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ రికార్డులను పరిశీలించి ప్రతినెలా ఈ వివరాలన్నీ నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనుల పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం: పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రధానంగా రద్దీగా ఉండే మక్కువ నుంచి చినభోగిలి వరకు గల రహదారి విస్తరణ నిర్మాణ పనులను ఎమ్మెల్యే జోగారావు శనివారం పరిశీలించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఈ రహదారి నిర్మాణ పనులకు, విస్తరణకు కలిపి రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్ల రూపాయలు మంజూరు చేయగా సంబంధిత గుత్తేదారుడు ముమ్మరంగా చేస్తున్నాడని చెప్పారు. ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి గాంచిన శంబర జాతరకు వెళ్ళే భక్తులు ఎన్నో ఏళ్లుగా వ్యయ ప్రయాసలను చూసి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పాటు పనులను కూడా నిర్ణీత సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. గతనెల రోజులుగా రోడ్డు విస్తరణ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతుండగా ఇప్పటికే రోడ్డు విస్తరణ పనులలో భాగంగా బగ్గందొరవలస గ్రామంలో సీసీ కాలువల నిర్మాణం సహితం పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నిర్మాణంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ అనుకున్న సమయంలోగా నిర్మాణం లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేసి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంబంధిత గుత్తేదారునికి ఆదేశించారు. ఈ పరిశీలనలో మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, వైసీపీ సీనియర్ నాయకులు ఆర్వీ, తెంటు వెంకటఅప్పల నాయుడు, మాజీ సిడిసి ఛైర్మన్ నదిమింటి రామకృష్ణ, బగ్గందొరవలస సర్పంచ్ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగరంలో వివిధ డివిజన్లలో 52.90 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. శనివారం 22వ డివిజన్లోని బొడ్డు వారి జంక్షన్ వద్ద, 23వ డివిజన్ పరిధిలోని బొండాడ వీధి వద్ద, 32వ డివిజన్ తోట పాలెం శిరిడి కాలనీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు మాట్లాడుతూ నగరంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి వాటిని ప్రారంభోత్సవాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నగర సుందరీకరణే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. నిర్లక్ష్యానికి గురైన నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న ఆయన ఆశయానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. 22వ డివిజన్ కార్పొరేటర్ భవిరెడ్డి సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తూ ఉంటే, స్థానికంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నగరాభివృద్ధే ధ్యేయంగా పాటుపడుతున్నారన్నారు. దీనివల్ల నగరం అభివృద్ధి చెందుతూ కొత్త అందాలను సంతరించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, జోనల్ ఇంఛార్జి బోడసింగి ఈశ్వరరావు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామేశ్వరపు రామారావు, కేదారి శెట్టి వెంకన్న బాబు, డివిజన్ అధ్యక్షులు ఊడి సంతోష్, మాజీ కౌన్సిలర్ జాడె తులసిరావు, ఆకులు శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో కలెక్టర్, ఎస్పీ పర్యటన

విశాలాంధ్ర - పార్వతీపురం: మన్యం జిల్లాలో గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మ వలస మండలంలోని గిరిజన గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సెల్ టవర్స్‌ను చూడటానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడులు బుల్లెట్ వాహనాన్ని నడుపుతూ వెళ్ళడం అందరినీ ఆశ్చర్య పరిచింది. వారికి గిరిజన మహిళలు బోకేలు అందజేసి హారతి ఇచ్చి పువ్వులు జల్లి ఘన స్వాగతం పలికారు. పలు గిరిజన గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సెల్ టవర్స్ యొక్క పనితీరును, వాటి యొక్క సేవల గురించి స్థానిక గిరిజన ప్రజలతో సంభాషించారు. నిర్మాణ పనులు, పనితీరును ప్రజలతో మాట్లాడి నూతనంగా ఏర్పాటైన సెల్ టవర్స్ యొక్క సేవలపై ఆరా తీశారు. కురుపాం నుండి బీరుపాడు వరకు బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బస్సు వల్ల మారుమూల ప్రాంతాల గిరిజనులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

గిరిజన గ్రామాలను సందర్శన చేసి వారితో మమేకమై తమ సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపి నందుకు జిల్లా కలక్టర్, జిల్లా ఎస్పీలకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రముఖులు సాలాహరి తల్లి మృతికి సంతాపం

విశాలాంధ్ర - సీతానగరం: మండల కేంద్రానికి చెందిన పురప్రముఖులు సాలా హరి గోపాల్ తల్లి సాలా నారాయణమ్మ (94) శుక్రవారం రాత్రి మృతి చెం దారు. ఆమె మృతి చెందా రన్న సమాచారం తెలిసిన వెంటనే బొబ్బిలి మాజీ మున్సి పల్ చైర్మన్, టిడిపి నియోజకర్గ ఇంచార్జి బేబీనాయన విచ్చేసి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే అలజింగి జోగారావు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే సవరపు

జయమని, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి చిరంజీవులు, టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, బొబ్బిలి మాజీ మున్సిపల్ చైర్మన్ తూముల అచ్యుతవల్లి, గర్భాపు ఉదయభాను, వాదాడ రాములు విచ్చేసి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితోపాటు దామినేని భానుప్రసాద్, చెలికాని వెంకట గోపాలకృష్ణ, వైసీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిపి బలగ శ్రీరాములునాయుడు, టీడీపీ అధ్యక్షుడు కొల్లి తిరుపతిరావు, కార్యదర్శి రౌతు వేణు గోపాలనాయుడు, మాజీ ఎంపీపీలు బొన్నాడ శ్రీరాములు నాయుడు, కొట్నాన రత్నాకరరావు, శనపతి ప్రసాద్ పాత్రుడు, తెంటు వెంకట అప్పలనాయుడు, ఆర్వీ పార్థసారథి, డాక్టరు దీనకుమార్, మమ్ముల విశ్వేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, తేరేజమ్మ గరికయ్య, ఇజ్జాడ. సింహాచలం, కిరణ్, సూర్యనారాయణ, బుడితి శ్రీను, నబ్బాన శ్రీను, పిన్నింటి రామారావు, మరిసి వెంకన్న, అప్పారావు, సాకేటి కూర్మారావు, మాధవతో పాటు మండలంలోని 35గ్రామ పంచాయతీలకు చెందిన ఇరు పక్షాల ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు. మృతిచెందిన నారాయణమ్మకు ఇద్దరు మగపిల్లలు, ఒక అమ్మాయి ఉన్నారు. బొబ్బిలి నుండి కూడా పలువురు విచ్చేసి పరామర్శ చేశారు.

రాత్రికి రాత్రి గుంతను పూడ్చివేశారు...

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: గత 45 రోజులుగా పూడ్చని గుంతను తెలుగుదేశం పార్టీ నేతలు నిరసన వ్యక్తం చేస్తారని తెలుసుకొని అప్పటికప్పుడు అర్ధరాత్రి సమయంలో గుంతను పూడ్చివేశారని టిడిపి పట్టణ కోశాధికారి చినబాబు అన్నారు. స్థానిక 33, 34వ డివిజన్ పరిధిలో గల బాలాజీ నగర్ ప్రధాన రహదారిపై పైపులైన్ మరమ్మతుల కోసం 45 రోజుల క్రితం గుంతను తవ్వి పూడ్చకుండా వదిలివేయడంతో స్థానికంగా ఉండే కళాశాలకు వెళ్లి విద్యార్థులతో పాటు స్థానిక ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కార్పొరేషన్ అధికారులు కనీసం స్పందించకుండా వదిలేశారని అన్నారు. అయితే ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని టీడీపీ నేతలు నిరసన కార్యక్రమం చేసేందుకు సిద్ధమయ్యేసరికి కార్పొరేషన్ అధికారులు కళ్ళు తెరుచుకుని అప్పటికప్పుడు అర్ధరాత్రి సమయంలో ఈ గుంతను పూడ్చివేసారని తెలిపారు. ఇన్ని రోజులు పాటు ప్రమాదకరంగా రోడ్డు మధ్యలో గుంతను వదిలేసినప్పటికీ స్థానిక కార్పొరేటర్లు ఎందుకు పట్టించుకోలేదని ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని అధికారపక్షం పనిచేయాలా తప్ప ప్రతిపక్ష నిరసనల కోసం కాదని గుర్తించుకోవాలని ఆయన హితవు పలికారు. నామమాత్రంగా పూడ్చిన గుంతను శాశ్వతంగా కప్పివేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 33,34 టిడిపి నాయకులు ఎస్వీఎస్ రాజు రాయుడు, రాధాకృష్ణ, చంటి, పాండ్రంకి లలిత, పిల్ల సంతోష్, శిడగం సంతోష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

సీతం కళాశాల ఇ.ఇ.ఇ విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.ఇ.ఇ విభాగం ఆధ్వర్యంలో ఎకనామిక్ ఎలక్ట్రికల్ లోడ్ డిస్పాచ్ అనే అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాన్స్‌కో విద్యుత్ సౌధలో ఎ.డి.ఈగా విధులు నిర్వహిస్తున్న వై.రవీందర్ పాల్గొన్నారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ విభాగంలో ఉద్యోగావకాశాలను తెలియజేసారు. కరెంటు అనేది మనిషి జీవితంలో ముఖ్యంగా మారిందని చెప్పారు. మన దేశం మొత్తంగా చాలా ఉద్యోగా వకాశాలు మన ఎలక్ట్రికల్ విద్యార్థులకు ఉన్నాయని, ఐతే వాటిని పరిపూర్ణంగా విద్యార్థులు వినియోగించుకోవాలి అని తెలిపారు. త్వరలో భారీగా ఏపీ ఎస్.పి.డి.సి.ఎల్, ఏపీ. ఇ.పి.డి.సి.ఎల్, జెన్‌కో, ట్రాన్స్‌కో మొదలైన ఉద్యోగాలు తీయనున్నట్లు తెలియజేసారు. కావున చదువుపైన మంచిగా ఏకాగ్రతతో దృష్టి పెట్టి మన విద్యుత్ సేవలను మన దేశానికి అంకితం చేయాలి అని చెప్పారు. విద్యార్థుల సందేహాలకు జవాబులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా. మజ్జి శశి భూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ .డి.వి. రామమూర్తి, ఎలక్ట్రికల్ విభాగాధిపతి, వై.సంతోష్, ఎలక్ట్రికల్ విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు

విశాలాంధ్ర - కురుపాం: బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలోకి చేర్చే చర్యలలో భాగంగా అసెంబ్లీలో తీర్మానంను వ్యతిరేకిస్తూ గిరిజన సంఘాల ఉద్యమ కార్యచరణలో భాగంగా శనివారం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి నివాసాన్ని ముట్టడించి వినతి అందించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్ళే ప్రయత్నం చేశారు. పోలీసులు అడ్డుకోవడంతో నిలువరించిన చోటనే కూర్చుని నిరసన నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యనాయకులు మండంగి రమణ, టీడీపీ ఇన్చార్జి తోయక జగదీశ్వరి, బిడ్డిక పద్మావతి, వెంపటాపు భారతీ తదితరులు పోలీసులు అనుమతితో వారి సమక్షంలోనే ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ బోయవాల్మీకిలను గతంలో టీడీపీ ఎస్టీ జాబితాలోకి చేర్చుతామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇటీవల నారా లోకేశ్ కూడా ప్రకటన చేయటంపై టీడీపీ నాయకులు సమాధానం చెప్పాలని అన్నారు. ఈ విషయం ఇటీవల నారా చంద్రబాబు నాయుడు దృష్టి కి తీసుకుని వెళ్ళామని జగదీశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనులు పాల్గొన్నారు.

బస్సులో మరిచిపోయిన ల్యాప్‌ట్యాప్ బ్యాగు అందజేత

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం, భద్రత ఉంటుందని మరోసారి ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు రుజువు చేశారు. బస్సులో పోగొట్టుకున్న ల్యాప్ ట్యాప్ బ్యాగును ప్రయాణికులకు అందజేసి మరోమారు నిజాయితీని చాటుకున్నారు ఆర్టీసీ ఉద్యోగులు. శనివారం స్థానిక విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సిహెచ్ సతీష్ అనే పాసింజర్ విజయనగరం నుంచి అలమండ ప్రయాణించగా బస్సులో ల్యాప్‌టాప్ బ్యాగ్ మరిచిపోయారు. గమనించిన ఆర్టీసీ కండక్టర్ ల్యాప్‌ట్యాప్ బ్యాగ్ అధికారులకు అందజేశారు. బాధితుడికి సమాచారం ఇచ్చి ట్రాఫిక్ కంట్రోలర్ ఆదినారాయణ, ఎస్బిఐ దుర్యోధన చేతుల మీదగా బాధితుడికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ వర్మ, కండక్టర్ సిహెచ్ సత్యం, కె.వి.ఆర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలను శృంగవరపుకోట ఐకాన్ యూత్ అభిమానులు సందడిగా శనివారం నిర్వహించారు. ముందుగా దేవి బొమ్మ కూడలిలో భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం కేకు కట్ చేసి అభిమానులు తినిపించుకున్నారు. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా శృంగవరపుకోట ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు ఆసుపత్రి వైద్యాధికారి సత్య శేఖర్ చేతులమీదుగా పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ అభిమాన సంఘ నాయకులు వాకాడ కార్తీక్, సుధీర్, నాని, కేశవ, గణేష్, గోపి తదితరులు ఉన్నారు.

విజయనగరం టౌన్: ఇండియన్ స్టైలిష్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదినం సందర్భంగా కాటవీధి బెస్త కాలనీ రామ మందిరం వద్ద ఉచిత మెగా మెడికల్ క్యాంప్ జిల్లా అధ్యక్షులు రాంకీ ఆధ్వర్యంలో జరిగింది. మెడికల్ క్యాంపును నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి విచ్చేసి ప్రారంభించారు. సుమారు 150 మందికి ఉచితంగా మందులు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో నానాజీ రంగనాయకులు, చక్రవర్తి, ముత్యాల నాయుడు, దాసు కుమార్, ఆటో రాంబాబు, బుల్లి రవి, రమేష్, సతీష్ పాల్గొన్నారు.

అంజనీపుత్ర ఆధ్వర్యంలో

ఇండియన్ స్టైలిష్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ "జూ" పవర్ స్టార్ కొణిదెల అకీరానందన్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక శ్రీ కృష్ణ థియేటర్లో జిల్లా చిరంజీవి యువత కార్యదర్శి పిడుగు సతీష్, అంజనీపుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కృష్ణా థియేటర్ మేనేజర్ శివప్రసాద్ చేతులు మీదుగా కేక్ ను కట్ చేసి వెడుకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మేనేజర్ శివప్రసాద్, మెగాఫ్యామిలీ సీనియర్ నాయకులు కె. కృష్ణారావు, మెగాభిమానులు అల్లు ఆర్మీ చీర అరుణ్, వత్రి సాయి, లంకపట్నం కుమార్, యాతపేట రవి, కనపాక అప్పన్న, వినోదు, కులదీప్, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్: ఇండియన్ స్టైలిష్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు వేడుకలు శనివారం పార్వతీపురం పట్టణంలోని ఆశాజ్యోతి అనాధాశ్రమంలో ఘనంగా జరిగాయి.

యువ మెగా ఫ్యామిలీ సేవా సంఘం, అల్లు అర్జున్ ఆర్మీ ఆధ్వర్యంలో నిర్వహించి పిల్లలకు స్వీట్లు పంచి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో యువ మెగా ఫ్యామిలీ సేవా సంఘం అధ్యక్షుడు రాజాన రాంబాబు, అల్లు అర్జున్ ఆర్మీ ప్రెసిడెంట్ బలంకి శంకర్, గొర్లి చంటి, గౌరీ, చైతు, రాజేష్, అల్లు అర్జున్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు శనివారం ఆర్టీసీ కాంప్లెక్స్ డిపో వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నల్ల కండువాలతో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రధాన కూడలిలో నల్ల కండువాలు ధరించి ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు పెంట భానుమూర్తి మాట్లాడుతూ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏ ఎరియర్స్ వెంటనే ఇవ్వాలన్నారు. సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ నాయకులు కేవీ రమణ, ఆర్టీసీ జిల్లా నాయకులు పైడి శ్రీనివాసరావు, విజయనగరం డిపో నాయకులు కోట్ల నారాయణస్వామి, అలజంగి రమేష్, నెల్లిమర్ల కుమార్, టిఎస్ఎన్ రాజు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర - పార్వతీపురం: పదోతరగతి పరీక్షలు మూడోరోజు శనివారం జరిగిన హిందీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టరు ఎస్‌డిపి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 64 కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. 10,508 మంది విద్యార్థులకు గాను 10,478 మంది హాజరు కాగా, 30 మంది పరీక్షలకు గైర్హాజరు అయినట్లు తెలిపారు. జిల్లాల్లోని తాను ఆరు పరీక్షా కేంద్రాలను, డిఎల్ ఓ నాలుగు పరీక్షా కేంద్రాలను, స్క్వాడ్లు 18పరీక్షా కేంద్రాలను తనిఖీలు నిర్వహించామని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ ఉత్తర్వుల కఠినంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తూచ తప్పకుండా పాటించడం జరుగుతుందన్నారు.

సంపత్ వినాయక ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక కొత్తపేటలో కొలువైన శ్రీశ్రీశ్రీ సంపత్ వినాయక స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను), శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్ ఛార్జ్ అవనాపు విక్రమ్ పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు, పూజా ద్రవ్యాలను సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు కె.వి.సూర్యనారాయణ రాజు(పులిరాజు), సంపత్ వినాయక ఆలయ ధర్మకర్త యడ్ల పైడిరాజు పాల్గొన్నారు. వారికి వేధ పండితులు ఆశీర్వాదాలు అందించారు.

అగ్ని ప్రమాద బాధితున్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - బెలగాం: అగ్ని ప్రమాద బాధితున్ని ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. శనివారం ఆ పార్టీకి చెందిన పార్వతీపురం మన్యం జిల్లా నాయకులు గొర్లి చంటి, వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, వంగలపూడి నాని తదితరులు రాయగడ రోడ్డులో అగ్నిప్రమాద బాధితులు మండల శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రమాదానికి సంబంధించిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత సోమవారం రాత్రి తమ పాన్ షాప్ మొత్తం అగ్నికి ఆహుతైందని బాధితుడు వాపోయాడు. ఈ ప్రమాదంలో సుమారు రెండున్నర లక్షల రూపాయలు నష్టం జరిగిందని, పాన్ షాప్ మీదే ఆధారపడి భార్య ముగ్గురు పిల్లల్ని పోషించుకుంటున్నానని, ఇప్పుడు అది సర్వం కాలిపోయి బూడిదయిందని, ఉన్న బతుకు కాలి బూడిద కావడంతో కుటుంబం రోడ్డున పడిందన్నాడు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని, బతుకు తెరువు బడ్డీ కాలిపోవడంతో కుటుంబం రోడ్డున పడిందని, అగ్ని ప్రమాదానికి కారణాన్ని సంబంధిత అధికారులు తెలుసుకొని న్యాయం చేయాలన్నారు. స్థానికులు చెప్పే కారణాలు చూస్తే ఎవరో కావాలనే పెట్రోల్ పోసి అంటించినట్లు ఉందని అభిప్రాయపడ్డారు. ఒకవేళ అదే జరిగితే సంబంధి అధికారులు పార్వతీపురంలో ఇటువంటి విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలన్నారు. ముఖ్యంగా సంబంధిత అధికారులు పేదల ఫిర్యాదుల పట్ల స్పందించాలన్నారు.

పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర - జామి: స్థానిక జామి పోలీస్ స్టేషన్‌ను విజయ నగరం సబ్ డివిజనల్ పోలీస్ అధి కారి ఆర్.శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లోని రికార్డులను కేసుల పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక అంశాలపై ఎస్సై జి.వీరబాబుతో మాట్లాడారు. ప్రమాదకర స్థలాలను గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

కమాండో గోవింద్ మృతికి సంతాపం

విశాలాంధ్ర - చీపురుపల్లి: విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం పర్ల గ్రామానికి చెందిన చిరంజీవి చందకగోవింద్ నేవీ పారాచూట్ ట్రైనింగ్‌లో వీర మరణం పొందాడు. గోవింద వీర సైనికుడు మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి తెలియజేస్తూ, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ, సైనిక్ సెల్ మాజీ కన్వీనర్ దేవర ఈశ్వరరావు, సెక్రటరీ వెంకట్రావు, భోపాల్, పేరీనాయుడు, విజయనగరం సైనిక పెద్దలు అలాగే భారతీయ జనతా పార్టీ చీపురుపల్లి నియోజకవర్గం నాయకులు ఎస్‌విఎన్ రాజు, అల్లూరి కృష్ణంరాజు, మజ్జి రమేష్, మండలాధ్యక్షుడు నీలకంఠం, దుర్గాప్రసాద్, వెంకటేష్ తదితరులు సంతాపం తెలిపారు.

పరీక్షా కేంద్రాన్ని తహశీల్దార్ తనిఖీ

విశాలాంధ్ర - తెర్లాం: పెరుమలి ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తహశీల్దార్ డి.రాజేశ్వరరావు తనిఖీ చేశారు. అత్యవసర సేవలకు వైద్య సిబ్బంది కూడా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎటువంటి చూచి రాతలు రాయకుండా చూడాలని సూచిం చారు. ప్రతీ పరీక్షా కేంద్రం పరిధిలో సెక్షన్ 144 అమలులో ఉన్నందున గుంపులుగా తిరగకుండా ఉండాలని అన్నారు.

ఘనంగా అఖిల్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: అక్కినేని యువ కిశోరం అఖిల్ జన్మదిన వేడుకలు జిల్లా అక్కినేని ఫ్యాన్స్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌సీయస్. థియేటర్లో ఘనంగా జరిగాయి. ముందుగా థియేటర్ ఎదురుగా ఉన్న వినాయకుడి గుడిలో అఖిల్ గోత్రనామాలతో పూజలు జరిపి, థియేటర్ ఇన్‌చార్జ్ కుమార్‌తో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కంటుభుక్త దుర్గాప్రసాద్, ధారవెంకట్, కిరణ్, అంజి, శ్రీను, సంతోష్, జగదీశ్ పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే రంజాన్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పార్వతిపురం ముస్లిం పెద్దలు శాసన సభ్యులు అలజంగి జోగారావును క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ప్రతి సంవత్సరం ఎమ్మెల్యే చేతుల మీదుగా రంజాన్ తోఫా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, వైసీపీ సీనియర్ నాయకులు సఫీ, జలాల్, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

పాము కాటుకు గురై మహిళ మృతి

విశాలాంధ్ర - జామి: పాముకాటుకు గురై ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రం జామిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించింది వివరాలు ఇలా ఉన్నాయి. జామి మండల కేంద్రానికి చెందిన గ్రట్రెడ్డి నారితల్లమ్మ (35) తన భర్త ముత్యాలు నాయుడుతో కలసి జీవనం సాగిస్తోంది. ఇదిలా ఉంటే నారి తల్లమ్మ శుక్రవారం మధ్యాహ్నం తన పొలంలో పనులు చేసేందుకు వెళ్లిన నేపథ్యంలో పాముకాటుకు గురైంది. గమనించిన స్థానికులు ఆమెను హుటా హుటీన జామి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నారితల్లమ్మ శనివారం వేకువ జామున మృతి చెందింది. ఈమెకు పాప బాబు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జామి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్య ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - బెలగాం: భర్త కోపగించడంతో భార్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బలిజిపేట మండలం వెంగాపురం గ్రామానికి చెందిన యామల వరలక్ష్మి గృహిణి, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భర్త ప్రసాద్ ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తున్నాడు. శుక్రవారం తన భర్తతో గొడవపడింది కోపంతో మధ్యలో చెప్పకుండా అతను బయటకు వెళ్ళిపోయాడు. దీనితో మనస్తాపం చెంది ఇంట్లో ఉన్న లైజల్ ద్రావణం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా వాంతులు అయ్యాయి. సమాచారం అందుకున్న ఆమె భర్త ప్రసాద్ వెంటనే బలిజిపేట పి.హెచ్.సికి తీసుకు వెళ్ళగా అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన వైద్యం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకొనిరాగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

గర్భిణీలకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మునిసిపల్ బెలగాం ఎస్.ఎన్.పీ కాలనీలో గల అర్బన్ హెల్త్ సెంటర్‌లో శనివారం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ బి. కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి 60 సంవత్సరాలు ఆ పైబడిన వారు, గర్భిణీలు, చిన్న పిల్లలు, బాలింతలు, మొత్తం 35మంది విచ్చేశారు. వారికి కావలసిన వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. అదే విధంగా షుగర్, బిపి, ఆస్తమా ఫిట్స్ మొదలగు వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులు ఇస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ ఎ.శ్వేత, హెచ్.వి పుష్ప, వార్డు హెల్త్ సెక్రటరీ సునీత, ఫార్మసిస్ట్ మురళీధర్, లాబ్ టెక్నీషియన్ జి. సుమన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 20వ డివిజన్లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. శనివారం సాయంత్రం ఆయా డివిజన్లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన లబ్ధిదారుల వివరాలతో కూడిన బుక్లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్న సమయంలో ఎవరైనా లంచాలు గానీ అవినీతికి గాని పాల్పడుతున్నారని ప్రశ్నించారు. అయితే తమకు అందుతున్న సంక్షేమ, ప్రభుత్వ పథకాల సమయంలో ఎక్కడ ఏ ఒక్కరు ఒక్క రూపాయి కూడా లంచం అడగడం లేదని స్పష్టం చేశారు. ఇదే జగనన్న ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని కోలగట్ల కితాబునిస్తూ, మరోసారి జగన్మోహన్ రెడ్డికి ఆశీస్సులు అందించాలని కోరారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉద్దేశించి మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి పాలనలోనే జరుగుతోందని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా పథకాలను అందిస్తూ పేదలను అభివృద్ధిలోకి తీసుకురావాలన్న దృఢ సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అనేక పథకాలు నేరుగా మహిళల ఖాతాలకు అందిస్తూ మహిళా పక్షపాతిగా నిలుస్తున్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా చేసుకుని ఆయన చేస్తున్న పాలనకు ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించాలని కోరారు. స్థానిక కార్పొరేటర్ కంటుభుక్త తవిటి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గంలో కోలగట్ల వీరభద్ర స్వామి ప్రజలకు చేస్తున్న సేవలు మరువరానివని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలతో ప్రజలు సంతృప్తి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. మరోవైపు నగరంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఎంతోమంది ఆశ్చర్యానికి గురవుతున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా నగర అందాలు మరింతగా ఇనుమడింపజేసే విధంగా మౌళిక సదుపాయాలు కల్పించే దిశగా కోలగట్ల చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పచ్చిగుళ్ళ కృష్ణమూర్తి, కుమ్మరిగుంటి శ్రీనివాసరావు,సుధీర్, కాళ్ళ సూరిబాబు, కనకలగిరి తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి: చీపురుపల్లి నియోజకవర్గం చీపురుపల్లి మండలం

రామలింగాపురం సచివాలయం పరిధి పుర్రేయవలస గ్రామం లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా పుర్రేయవలస గ్రామ పంచాయతిలో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం 2వ రోజు ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇప్పిలి అనంతం, వైస్ ఎంపీపీ పతివాడ రాజారావు, (సచివాలయం కన్వీనర్) సారిక ఆనంద్, కంది అరుణ ప్రతి గడపకు వెళ్లి సంక్షేమాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సిరియాల రాములు. కంది పాపినాయుడు.కంది శ్రీరాము అప్పలనాయుడు, సత్యం, త్రినాథ్, నారాయణరావు, నూకరాజు, సూర్యన్నారాయణ, గొల్లబాబు, సచివాలయం వాలంటీర్లు గృహ సారథులు, వైసిపి నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రామాంజనేయ కాలనీలో

రామఆంజనేయ కొలనిలో నిర్వహించిన మా భవిష్యత్ నువ్వే జగన్-మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో పాల్గొని

జగన్ మోహన్ రెడ్డి గారు ప్రజలకు అందించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకి వివరించారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు), విజయనగరం జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ, శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవిందరావు, చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి, శ్రీనివాసరావు, ఎంపీటీసీ గెరిడ రామదాసు, జిల్లా టెలికాం బోర్డ్ సభ్యులు ఇప్పిలి తిరుమల,పార్టీ నాయకులు మల్లంపూడి శ్రీను,పోలీస్,పీతల మురళి,అంబటి లోకేష్,సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

బెలగాం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే అలజంగి జోగారావు నాయకత్వంలో

శనివారం 4వ వార్డు కన్వీనర్ కోరాడ నాని ఆధ్వర్యంలో జెఎసి కన్వీనర్ గొర్లి మాధవరావు, గృహ సారథులు దురగాసి రవి, పాలవలస జగదీష్, కొల్లి క్రిష్ణలతో కలసి 4వ వార్డు భారతభవనం వీధిలో ఇంటింటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో ఇంటింటా ప్రచారం అత్యంత ఉత్సాహంతో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమ్మతతో మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లు అంటించి, వారి ఉద్దేశాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వాలంటీర్లు మజ్జి లక్ష్మీ, బి. గాయత్రి, రౌతు వెంకటరమణమ్మ, వైసిపి నాయకులు కోరాడ చంటి తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి కి మద్దతుగా నిలవాలని సర్పంచ్ బొద్దల పద్మ సత్యనారాయణ కోరారు.

శనివారం జగన్నాధపురం గ్రామంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గత ప్రభుత్వానికి వైసీపీ ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలను వివరించే కరపత్రాలను పంపిణీ చేసి,గోడ స్టిక్కర్లను అతికించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొద్దల పద్మ సత్యనారాయణ గ్రామ వాలంటీర్స్ గృహ సారథులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

పురపాలక సంఘం పరిధిలో

2, 4,7,9,సచివాలయాల్లో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన

అప్పలనాయుడు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వానికి వైసీపీ ప్రభుత్వానికి గల తేడాను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోళగాన రమాదేవి,కౌన్సిలర్ దిబ్బ సునీత,బొత్స రమణమ్మ, టౌన్ జేసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరావు, గుణాన జ్యోత్స్న,అడ్వకేట్ రుంకాన ప్రసాద్, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు హాజరయ్యారు.

సీతానగరం: మండలంలోని 21గ్రామ సచివాలయంలలోని 35 గ్రామపంచాయతీలపరిధిలో 44 గ్రామాల్లో నిర్వహిస్తున్న "మా నమ్మకం నువ్వే జగన్" - "జగనన్నే మాభవిష్యత్" అన్న కార్యక్రమంకు అనూహ్య స్పందన లభిస్తోందని మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు తెలిపారు. రెండు రోజులుగా అన్ని గ్రామాలలో వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కన్వీనర్లు, గృహసారదిలు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటిస్తూ జగనన్న చేసిన అభివృద్ధిని విస్తృతంగా ప్రచారాన్ని చేస్తున్నట్లు తెలిపారు రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాలతో పాటు ఎమ్మెల్యే ఆలజింగి జోగారావుగారి ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో ఉత్సాహంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన స్టిక్కర్లు మరియు కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జగనన్నే మా భవిష్యత్ అనేనినాదంతో ప్రజలతో మమేకం అవ్వడానికి ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈనెల 20వరకు జరిగే ఈకార్యక్రమంను విజయవంతం చేయడానికి చర్యలు తీసుకుంతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే జోగారావు, నియోజక వర్గ పరిశీలకులు శోభా

హైమావతి ఆదేశాలు, సూచనలు మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

తెర్లాం: మండలంలో పల్లెల్లో జగనన్న మన భవిష్యత్తు కార్యక్రమం లో భాగంగా గడప గడపకు వైఎస్సార్ కన్వినర్లు,గృహసారధులు,వాలంటీర్లు,గ్రామ పెద్దలు ప్రజల వద్దకు వెళ్ళి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు.మండలంలో నెమలాం,ఉద్దవోలు,సుందరాడ, కాగాం, టెక్కలవలస, చీకటిపేట,కూనాయవలస,గదబవలస,తో పాటు ఎంఆర్ అగ్రహారం,కుమ్మరిపేట గ్రామాలతో పాటు 33పంచాయితీలలో

జగనన్న స్టిక్కర్ అంటించి ప్రజలు అభిప్రాయం తెలుసుకున్నారు. శనివారం ఉదయం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంను గ్రామ నాయకులు ప్రతి ఇంటికి వెళ్ళి గత ప్రభుత్వాలకు, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా ప్రజలకు వివరిస్తూ రానున్న 2024 ఎన్నికల్లో కూడా మళ్లీ "సీఎం జగనన్నని గెలిపించుకోవడం మనందరి భాధ్యత అని ప్రచారం చేయడం జరిగింది.

దత్తిరాజేరు : గజపతినగరం శాసన సభ్యులు బొత్స అప్పలనరసయ్య ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో మా నమ్మకం నువ్వే ,మా భవిష్యత్తు నువ్వే జగన్ కార్యక్రమం శనివారం మండలంలో గల అన్ని గ్రామాల్లో నిర్వహించినట్లు మండల పార్టీ అధ్యక్షులు కడబండి రమేష్ నాయుడు తెలియజేసారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని కిట్లును పంపిణీ చేశారు

ఈ కార్యక్రమంలో గృహశారదులు, కన్వీనర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

సీతానగరం: మండలంలోని మరిపివలస గ్రామంలో శనివారంనాడు మాజీ ఎంపీపీ బొంగు వరలక్ష్మి ఆద్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని ప్రజల ఇళ్లకు వెళ్లి వారిని నేరుగా కలుసుకొని వారికి వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి, పొందిన ప్రయోజనాలను ముందుగా వివరించారు. అలానే ప్రతీఇంటి వద్ద ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని , సంక్షేమ పథకాలను వివరించి వారి ఆమోదం పొందిన తరువాత డోరుపై జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్ ను మరియు ఫోన్ పై స్టిక్కర్ను అతికించి వారితో కలిసి ఫోటో దిగారు.ప్రజాసంక్షేమ పాలనను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బాసటగా నిలిచి మళ్లీ వచ్చే ఎన్నికల్లో ఆయనను సీఎంగా గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన

సర్పంచ్ చిట్టపుడి సాంబన్నదొర, సహకార సంఘం అధ్యక్షుడు మండల త్రినాథ్, బొంగు పద్మ ,కన్వీనర్లు, నాయకులు, గృహ సారథులు పాల్గొన్నారు.

పాచిపెంట: మండలంలో రెండవ రోజు నిర్వహించిన జగన్ అన్న మా భవిష్యత్తు కార్యక్రమానికి స్పందన లభిస్తుంది ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ లను వివరిస్తూ సంక్షేమ పథకాలు వల్ల ఉపయోగాలను పార్టీ శ్రేణులు వివరించారు గతంలో పాలించిన తెలుగుదేశం ప్రభుత్వం పథకాలకు వైయస్సార్ పార్టీ ప్రభుత్వ పథకాలకు పథకాలకు గల తేడాలను ప్రజలకు వివరించారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేసి దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రిగా పేరు పొందారని అన్నారు ప్రతి ఇంటికి నెలవారి పింఛన్ మాదిరిగా ప్రతి కుటుంబానికి అవసరమైన వైద్య సేవలను అందించేందుకు 104 ద్వారా వైద్యులను నేరుగా ఇంటికి పంపించి వైద్యం అందించే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

చుట్టారని అన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అధికారులకు మధ్య తత్స సంబంధాలు మెరుగుపడతాయని ఉద్దేశంతో ఏ రాష్ట్రంలో లేని విధంగా పథకాలను అమలు చేస్తున్నారని ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మీసాల నారాయణ మాజీ వైస్ ఎంపీపీ తట్టికాయలు గౌరీశ్వరరావు వైస్ ఎంపీపీ ప్రతినిధి మీసాల ఆదినారాయణ తో పాటు పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు సిబ్బంది పాల్గొన్నారు

సీతానగరం: మండలంలోని నిడగల్లు, కృష్ణరాయపురం, జోగమ్మపేట, తామరఖండి ,అంటిపేట, లచ్చయ్యపేట, గాదెలవలస, చెల్లంనాయుడువలస, సూరమ్మపేట, కాసాపేట,కొత్తవలస, గెద్దలుప్పి, జానుమల్లువలస, దయానిధి పురం తదితర గ్రామాలలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది ఆయా గ్రామాలలో ప్రజలఇళ్లకు వెళ్లి వారిని నేరుగా కలుసుకొని వారికి వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి, పొందిన ప్రయోజనాలతోపాటు గతప్రభుత్వంలో మోసపోయిన, మోసగించిన విధానాన్ని విడమరిచి రెండు ప్రభుత్వాలకు మధ్య ఉన్న వ్యత్యాసం వివరిస్తూ స్టిక్కర్లను తలుపులకు, సెల్ ఫోన్లుకు అంటిస్తున్నారు.అలానే ప్రతీ ఇంటి డోరుపై జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్ ను మరియు ఫోన్ పై స్టిక్కర్ను అతికించి వారితో కలిసి ఫోటో దిగారు.ప్రజాసంక్షేమ పాలనను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బాసటగా నిలిచి మళ్లీ వచ్చే ఎన్నికల్లో ఆయనను సీఎంగా గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు,కన్వీనర్లు, నాయకులు, గృహ సారథులు పాల్గొన్నారు.

మద్యం నిషేధం ఎక్కడ: టీడీపీ

విశాలాంధ్ర - వంగర: అధికారం వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్లో మద్యం నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు గల్లి గల్లికి మద్యం షాపులు వెలుస్తున్నాయని టీడీపీ రాజాం నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంట పద్మ ఆరోపించారు. శనివారం మెట్ట మగ్గూరు గ్రామంలో విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిసారించకుండా మద్యం అమ్మకాలపైనే దృష్టి సారిస్తున్నారని ఆమె తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి మహిళకు మోసం చేసే తీరు ఇది కాదానని ఆమె ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఈ రాష్ట్రంలో మహిళలకు ఆర్థికంగా ఆదుకుంటానని అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపానం నిషేధం చేస్తానని పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఏమైయ్యాయో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. మాట తప్పను మడం తిప్పనని చెప్పిన జగన్ రెడ్డి అన్నింట్లో మాట తప్పారని ఆమె విరుచుకుపడ్డారు. అడ్డగోలుగా నిత్యావసర ధరలు, ఇసుక మాఫియా, రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య, అడ్డగోలుగా కరెంట్ కోతలు, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని, రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను ఏమార్చి నిలకడ లేని పాలనను చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.

అభివృద్ధిని పట్టించుకోని వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

- టీడీపీ నియోజకవర్గ యువనేత గొంప

విశాలాంధ్ర - శృంగవరపుకోట : అభివృద్ధిని పట్టించుకోని వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ యువనేత గొంప కృష్ణ పిలుపునిచ్చారు. ఎస్.కోట పట్టణంలోని యాతవీధి, సాలివీధి,

కోటవీధి, కోటాన వీధుల్లో శనివారం సాయంత్రం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని గొంప కృష్ణ, మండల పార్టీ నాయకులు ఎం.అయనరాజు, మాజీ ఎంపీటీసీ ఆదారి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత గొంప మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీ

తీయలేదని, ఉద్యోగాల భర్తీ గాలికొదిలేసారని, అమరావతి రాజధానిని, పోలవరం ప్రాజెక్టును భ్రష్టు పట్టించారని ఆరోపించారు. విశాఖపట్నంలో భూకబ్జాలకు పాల్పడినట్టు అక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇక టీడీపీ నేతలు, కార్యకర్తలపై ఎక్కడ పడితే అక్కడ పోలీసు కేసులు బనాయిస్తున్నారని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుందామని, ప్రజలు టీడీపీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్ర శేఖర్, మండల పార్టీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, గోపాలపల్లి సర్పంచ్ ఆదారి మహేష్, వసి మాజీ సర్పంచ్ కోరుకొండ శ్రీనివాసరావు, ఐటీడీపీ నేత కిలపర్తి హరి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర - సీతానగరం: గతనెల 30న మండలంలోని పనుకుపేట సెంటర్ వద్ద రెడ్డివానివలస గ్రామానికిచెందిన రెడ్డి మహేశ్వరరావు ఉరఫ్ మధుసూదనరావు పనుకుపేటనుండి సైకిల్ మీద సొంత గ్రామమైన రెడ్డివానివలసకు తిరిగి వస్తుండగా ద్విచక్రవాహనంతో అతని సైకిల్ ను ఢీకొట్టిన సంగతి విధితమే. దీంతో తీవ్రంగా గాయపడిన మహేశ్వర రావును పార్వతీపురం ఏరియా హాస్పిటల్ కు తరలించారు. తలకు బలమైన గాయం తగిలి కోమాలోకి వెళ్లడంతో విజయనగరం తిరుమల హాస్పిటల్ లోఅతన్ని జాయిన్ చేశారు, చెవులు, ముక్కువెంట రక్తం కారడంవలన పరిస్థితి విషమించడంతో అక్కడనుండి విశాఖలో ఉన్న విమ్స్ కు తరలించారు. అక్కడ బ్రెయిన్ ఆపరేషన్ చేశారు. చికిత్స పొందుతూ శుక్రవారం అతడు మృతిచెందినట్లు ఆసుపత్రి వర్గాలు బంధువులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో మరణించిన రెడ్డి మహేశ్వరరావు మృతదేహానికి శనివారం పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు శవాన్ని అందజేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జిల్లా ఐసిడిఎస్ సూపరింటెండెంటుగా పూర్ణ చంద్రుడు

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కార్యాలయ సూపరింటెండెంటుగా డి. పూర్ణచంద్రుడు నియమీతులయ్యారు. శనివారం నాడు పూర్ణచంద్రుడు బాధ్యతలు చేపట్టారని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయగౌరి ఒకప్రకటనలో తెలిపారు.

లైన్ క్లబ్ చైర్మన్గా దొగ్గ ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర - పార్వతీపురం: పార్వతీపురం లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా పార్వతీపురం మండల పార్టీ అధ్యక్షుడు దొగ్గ మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నియోజక వర్గంలోని టీడీపీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు.శనివారం దొగ్గ మోహన్ ను పార్వతీపురం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు దుశ్శాలువా కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, టిడిపిపట్టణ పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, సీతానగరం మండలపార్టీ అధ్యక్షుడు కొల్లి తిరుపతి రావు,కార్యదర్శి రౌతు వేణుగోపాల నాయుడు, రెడ్డి సింహాచలంనాయుడు, టీడీపి నాయకులు గర్భాపు ఉదయభాను, గొట్టాపు వెంకటనాయుడు, రెడ్డి శ్రీనివాసరావు, కోలా బాబు, తాతపూడి వెంకటరమణ, బడే గౌరునాయుడు, బోను దేవీచంద్ర మౌళి, నారాయణరావు, కెంగువ సుధీర్, బంకపల్లి రవికుమార్, కోలా వెంకటరావు, సిరిపురపు భాస్కరరావు, తాన్న ప్రసాద్, గొంగాడ రామమూర్తి, మరిశర్ల కార్తీక్ నాయుడు, శంబంగి తిరుపతిరావు, బేత లక్ష్మణరావు, మరియదాస్, జాగాన రవిశంకర్ మండలంలోని కీలకమైన నాయకులంతా అభినందించారు. బలిజి పేట మండలానికి చెందిన వాదాడ రాము తదితరులు కూడా అభినందనలు తెలిపారు.